

http://amaravathivelugu.com

RNI No. : APTEL/2022/85169

అమరావతి వెలుగు

సంచలన తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

పాత్రికేయులుగా పని చేయాలన్న ఉత్సాహం
మీ ప్రాంత స్థితిగతులపై అవగాహన
తెలుగులో రాయగలిగిన భాషా పరిజ్ఞానం ఉన్న
ఔత్సాహికులకు ఇదే మా ఆహ్వానం

అనంతపురం జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో
న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను.
విషయ పరిజ్ఞానంతో పాటు సామాజిక,
రాజకీయ అవగాహన కలిగి స్థానికులై ఉండాలి.
వివరాలకు సంప్రదించండి :
జానపాటి వెంకట రమేష్ బాబు ఎడిటర్
9440814576

సంపుటి : 04 సంచిక : 172 ప్రచురణ : శ్రీ సత్యసాయి/అనంతపురం ఎడిటర్ : జానపాటి వెంకట రమేష్ బాబు శుక్రవారం, అక్టోబరు 23, 2026 పేజీలు : 4 వెల : ₹2/-

Circulated at Guntur, Palnadu, Bapatla, Chittoor, Tirupati, Madanapalli, Kurnool, Nandyal, Visakapatnam, Vijayawada, Kadikana, Kadapa, Nellore, Rajamendravaram



పండుగ సాయన్న తన పోరాటంతో ఎందరికో ఆదర్శంగా నిలిచారు

పండుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తాం
దొరలు ఆక్రమించిన భూములను సాయన్న తన పోరాటంతో పేదలకు పంచిపెట్టారు

- చరిత్ర పుటల్లో ఆయనకూ ఓ పేజీ ఉండాలి
- ఆయన పోరాటాన్ని ఇప్పటికీ జానపదాలుగా పాడుకుంటారు...
- "ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలు నిర్మిస్తాం
- సర్వాయి పాపన్న, చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించుకుంటున్నాం
- కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజ్‌లదే...
- గతంలో నాకు వారు చేసిన సాయం ఎప్పటికీ గుర్తుంచుకుంటా...
- బీసీ సామాజికవర్గాలకు న్యాయం చేయాలనేదే మా ప్రభుత్వం లక్ష్యం
- రాష్ట్రంలో 3.48కోట్ల మంది పేదలకు సన్న బియ్యం ఇస్తున్నాం..
- ఎల్‌నినో కారణంగా ఇవాళ మార్కెట్‌లో సన్నబియ్యం రేట్లు పెరిగాయి
- మీకు ఏం కావాలో నేను చూసుకుంటా" : సీఎం రేవంత్‌రెడ్డి

..2వ పేజీలో

భవానీ భక్తుల మృతిపై సీఎం చంద్రబాబు...

తీవ్ర విచారం..!!

- భవానీ దీక్షలో ఉన్న నలుగురు రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంపై సీఎం సంతాపం
- భవానీ భక్తులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందటం అత్యంత బాధాకరం
- ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు ఆదేశం

అమరావతి : కాకినాడ జిల్లా కత్తిపూడి వద్ద భవానీ దీక్షలో ఉన్న నలుగురు రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. భవానీ భక్తుల మృతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. భవానీ దీక్షలో ఉన్న నలుగురు రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంపై సీఎం సంతాపం తెపారు. విజయవాడ

..2వ పేజీలో



ఏపీ సీఎస్ పదవీకాలం పొడిగింపునకు కేంద్రం ఆమోదం

2026 మార్చి 1న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు
తాజాగా 2027 మే 31 వరకు మరో ఆరు నెలల పాటు సర్వీసు పొడిగింపు

అమరావతి: ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ పదవీకాలాన్ని మరో ఆరు నెలలపాటు పొడిగిస్తూ.. కేంద్ర సిబ్బంది, వ్యవహారాలశాఖ ఉత్తర్వులిచ్చింది. 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి సాయిప్రసాద్.. 2026 మార్చి 1న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన పదవీకాలాన్ని నవంబర్ 30 వరకు ఆరు నెలల పాటు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీఓపీటీ) పొడిగించింది. తాజాగా 2027 మే 31 వరకు మరో ఆరు నెలల పాటు ఆయన సర్వీసును పొడిగిస్తూ ఉత్తర్వులిచ్చింది.

కొంపముంచిన 'కీ'..

ఇ-ముద్రా షేర్లు 35% పతనం



దేవరగట్టులో రక్తసిక్తమైన... బన్నీ.. 'ఉత్సవం'..!!



దేవరగట్టు..తలలు ఫట్టు..భక్తులదే పట్టు..!

- డుర్ర్...గోపరాక్ అంటూ మార్మోగిన దేవరగట్టు
- ఒకరుమృతి,10మందికిపైగాతీవ్రగాయాలు..పరిస్థితి విషమం
- వందకు పైగా మందికి గాయాలు..పోలీసుల ఫలితం వృధా
- రెండు లక్షల కు పైగా బన్ని ఉత్సవంలో పాల్గొన్న భక్తులు





కర్నూలు /హొళగుంద అక్టోబర్ 22 : రాష్ట్రంలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా బుధవారం రాత్రి దసరా బన్నీ ఉత్స వాలు ప్రారంభమయ్యాయి.ఈ ఉత్స వాలకు నెల రోజుల ముందు నుండే జిల్లా కలెక్టర్ ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జిల్లా వివిధ శాఖల యంత్రాంగం, పత్తికొండ డీఎస్పీ, ఆలూరు సీఐ రవి శంకర్ రెడ్డి, హొళగుంద ఎస్ఐ దిలీప్ కుమార్ గుర జాలలు పోలిసులు అంతా పకడ్బందీగా బన్నీ ఉత్సవం నిర్వహించే ఆయా గ్రామా లలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. అయినా కూడా దేవరగట్టు ఆచారం,



సాంప్రదాయమే తొలి మెట్టు అన్న చందంగా పోలీసుల ప్రయత్నాలను సైతం మాళ మల్లేశ్వరుని భక్తులు పటాపంచలు చేశారు. ఈ నేపథ్యంలో ఆ ధ్యాంతం అందరూ ఎదురుచూసే బన్నీ ఉత్సవంలో రింగు కర్రలు, దివిటీలు, అగ్గి కాకడాలలతో ప్రశాంత ఉత్సవం కాస్త, సాంప్రదాయం పేరుతో మారు మృగడంతోపాటు ఒకరి మృతికి కారణమైంది.బన్నీ ఉత్సవంలో 1 మృతి, వందకు పైగా భక్తులకు గాయాలు, పలువురి పరిస్థితి విషమంబుధవారం అర్ధరాత్రి జరిగిన బన్నీ ఉత్సవంలో ఆలూరు గ్రామానికి చెందిన పోతురాజు (32) గాయాలపాలై మరణించగా,ఇతర కారణాల చేత పలువురు గాయాల పాలయ్యారు.

ఉత్సవం జరిగిన తీరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే దసరా బన్నీ ఉత్సవాలు బుధవారం అర్ధరాత్రి నెరనికి,తాండా, కొత్త పేట గ్రామాల నుండి

..3వ పేజీలో

దేశాభివృద్ధికి ఐక్యతే... కీలకం..!!



2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించాలి

- ఆకలి, అవినీతి, అఘాయిత్యాలు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు..
- ఆ క్రమంలో మన సంస్కృతి, సంప్రదాయాలను దెబ్బతీశారని గుర్తుచేశారు
- ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభావం ఎంతో అవసరం
- భారతీయులందరూ భిన్నత్వాన్ని గౌరవిస్తూ సమైక్యంగా ఉండాలి
- దేశాభివృద్ధితో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, భాషలను కాపాడుకోవాలి
- ముఖ్యంగా మాతృభాష తెలుగును పరిరక్షించాలని పిలుపునిచ్చారు
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

2047 నాటికి భారత్‌ను వికసిత్ దేశంగా తీర్చిదిద్దాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. ఆకలి, అవినీతి, అఘాయిత్యాలు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, దేశాభివృద్ధికి ఐక్యతే కీలకమని పేర్కొన్నారు.

హైదరాబాద్ : దేశ ప్రజలందరికీ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అలాయ్ బలాయ్, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. 2047 నాటికి భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆకలి, దప్పులు లేని సమాజాన్ని నిర్మించడంతో పాటు అవినీతికి, అఘాయిత్యాలకు తావులేని దేశంగా భారత్‌ను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. గతంలో భారతీయుల మధ్య ఉన్న విభేదాలను బ్రిటిష్ పాలకులు తమకు అనుకూలంగా మలుచుకుని దేశాన్ని పాలించారని, ఆ క్రమంలో మన సంస్కృతి, సంప్రదాయాలను దెబ్బతీశారని గుర్తుచేశారు. అందువల్ల ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభావం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మనుషుల మధ్య ప్రేమను పంచుతూ, ఆత్మీయ అనుబంధాలను బలోపేతం చేసే గొప్ప వేదిక అలాయ్ బలాయ్ అని అన్నారు. మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లే ఇలాంటి కార్యక్రమాల ద్వారా మన మధ్య ఉన్న అనుబంధాలను ఇతరులతో పంచుకోవాలని సూచించారు. దేశానికి, సమాజానికి అన్నింటి కంటే ముఖ్యమైనది ఐక్యత అని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. భారతీయులందరూ భిన్నత్వాన్ని గౌరవిస్తూ సమైక్యంగా ఉండాలని, ప్రకృతితో మమేకమై జీవించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. దేశాభివృద్ధితో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, భాషలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ముఖ్యంగా మాతృభాష తెలుగును పరిరక్షించాలని పిలుపునిచ్చారు. మాతృభాష మన కంటి చూపు లాంటిదని, దానిని నిర్లక్ష్యం చేయకుండా భావితరాలకు అందించాల్సిన

..2వ పేజీలో

పవన్ కల్యాణ్ రాజీనామా వార్త..

క్షమాపణ చెప్పిన.. వాట్సాప్ అడ్మిన్

- ఈ వ్యవహారంపై సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు
- సంబంధిత వాట్సాప్ గ్రూపప్ అడ్మిన్ స్పందిస్తూ.. క్షమాపణ చెప్పింది
- నిజానిజాలు తెలుసుకోకుండా, తొందరపాటుతో షేర్ చేసినట్లు పేర్కొంది
- ఇది పొరపాటున, ఎలాంటి దురుద్దేశం లేకుండా జరిగిందని వివరించింది

అమరావతి : తాను రాజీనామా చేస్తున్నానంటూ ఓ వాట్సాప్ ఛానల్‌లో వచ్చిన వార్తలపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. ఈ వ్యవహారంపై సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు. దీంతో సంబంధిత వాట్సాప్ గ్రూపప్ అడ్మిన్ స్పందిస్తూ.. క్షమాపణ చెప్పింది. పవన్ రాజీనామా చేస్తున్నారంటూ ఓ వార్తను సోషల్ మీడియాలో చూసి నిజానిజాలు తెలుసుకోకుండా, తొందరపాటుతో షేర్ చేసినట్లు పేర్కొంది. ఇది పొరపాటున, ఎలాంటి దురుద్దేశం లేకుండా జరిగిందని వివరించింది. క్షమాపణ – వివరణ 'ఈరోజు ఉదయం గ్రూప్‌లో నేను 'పవన్ కల్యాణ్ Deputy CM పదవికి రాజీనామా' చేస్తున్నారంటూ ఒక పోస్ట్ పెట్టడం జరిగింది. ఆ వార్త సోషల్ మీడియాలో చూసి, నిజానిజాలు పూర్తిగా నిర్ధారించుకోకుండా, తొందరపాటులో షేర్




చేయడం జరిగింది. అది ఒక తప్పుదు వార్త అని తర్వాత తెలిసింది. దీనిపై డిప్యూటీ సీఎం కార్యాలయం నుంచి అధికారికంగా స్పందన వచ్చి, చర్యలు

..2వ పేజీలో

కొంపముంచిన 'కీ'.. ఇ-ముద్రా షేర్లు 35% పతనం

డిజిటల్ సర్టిఫికేషన్ అథారిటీ ఇ-ముద్రా లిమిటెడ్‌కు చెందిన షేర్ల పతనం కొనసాగుతోంది. కంపెనీ జారీ చేసిన పబ్లిక్ కీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (పీకేఐ) ప్రైవేట్ కీస్ లీక్ అయినట్లు తేలడంతో కంపెనీ షేర్లు నేడు భారీగా పతనమయ్యాయి. గురువారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో ఎన్ఎస్ఈలో షేరు విలువ ఏకంగా 18 శాతం మేర క్షీణించి 351.35 వద్ద ట్రేడవుతోంది. గడిచిన రెండు సెషన్లలో వీటి విలువ 35 శాతం మేర పతనమైంది.

ఎందుకీ పతనం..?... బెంగళూరుకు చెందిన డిజిటల్ ఐడెంటిటీ, సైబర్ సెక్యూరిటీ కంపెనీ అయిన ఇ-ముద్రా లిమిటెడ్.. డిజిటల్ సిగ్నేచర్, ఎలక్ట్రానిక్ అథంటికేషన్, సెక్యూరిటీ సర్టిఫికెట్లను జారీ చేస్తుంటుంది. దేశీయంగా డిజిటల్ సిగ్నేచర్, ఇ-సైన్ సేవలను అందిస్తుండగా.. అంతర్జాతీయంగా వెబ్‌సైట్లకు సెక్యూరిటీ సర్టిఫికెట్లను జారీ చేస్తుంటుంది. ఒక వెబ్‌సైట్ నమ్మదగిందా? కాదా? దీని అంతర్జాతీయ విభాగం గుర్తిస్తుంది. అయితే, ఇ-ముద్రా జారీ చేసిన సర్టిఫికేషన్లకు సంబంధించి భారత సైబర్ భద్రతా విభాగం సీఈఆర్‌టీ-ఇన్ అధికారిక అడ్వైజరీ జారీ చేసింది. ఇ-ముద్రా పీకేఐ పరిధిలోని 8 ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ల (6 టీఎల్ఎస్ సర్టికెట్లు, 2 కోడ్-సైనింగ్ సర్టిఫికెట్లు)కు సంబంధించిన ప్రైవేట్ కీస్ లీక్ అయ్యాయని వెల్లడించింది. దీంతో గూగుల్, మొజిల్లా అప్రమత్తమై ఆ లింకులను,



సర్టిఫికెట్లను బ్లాక్ చేశాయి. అయితే, దేశంలో ఎక్కువగా వాడే డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్లు, ఇ-సైన్ విభాగాలకు ఎటువంటి సంబంధం లేదని, అవి పూర్తిగా సురక్షితంగా ఉన్నాయని ఇ-ముద్రా స్పష్టం చేసింది. అంతర్జాతీయంగా అందించే టీఎల్ఎస్ వ్యాపారం తమ మొత్తం కార్యకలాపాల్లో చాలా చిన్నదని తెలిపింది. సంస్థ వార్షిక ఆదాయంలో 1% మాత్రమే ఉంటుందని పేర్కొంది. తమ సర్వర్లు, అంతర్గత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హ్యాక్ కాలేదని, డేటా చోరీకి గురికాలేదని చెప్పింది. ప్రభావిత క్లయింట్‌లకు ప్రత్యామ్నాయ సర్టిఫికెట్‌లను అందిస్తున్నట్లు ప్రకటించింది. మరోవైపు ఇ-ముద్రా వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపేందుకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు భారీగా పతనమయ్యాయి.

ఏమిటీ సర్టిఫికేషన్?.. మీకు ఏదైనా ఆఫర్ పేరుతో ఒక లింక్ వచ్చిందనుకోండి. చూడ్డానికి అధీకృత లింకులా కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసినప్పుడు అది ఒరిజినల్ లింక్ అయితే.. నేరుగా బ్రౌజర్‌లోకి వెళ్తుంది. అక్కడ మీ కార్డు వివరాలు ఎంటర్ చేసి చెల్లింపులు పూర్తి చేయొచ్చు. ఒకవేళ ఆ వెబ్‌సైట్ నకిలీది అయితే బ్రౌజర్ మిమ్మల్ని అలర్ట్ చేస్తుంది. ఇలా ఒక వెబ్‌సైట్ నకిలీదా, ఫేక్‌దా అని తెలుసుకోవడం కోసం సర్టిఫికేషన్ ఉపయోగపడుతుంది. అదే పనిని ఇ-ముద్రా చేస్తుంది. ఇలా జారీ చేసిన డిజిటల్ సర్టిఫికెట్లలో భద్రతా లోపం బయటపడడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. బలహీనమైన 'కీ'లను ఉపయోగించి ఎవరైనా సైబర్ నేరగాళ్లు నకిలీ వెబ్‌సైట్లను సృష్టించి మోసాలకు పాల్పడే ప్రమాదం ఉంటుంది. కానీ ఇప్పటివరకు వీటిని ఉపయోగించి ఎలాంటి సైబర్ దాడి జరిగినట్లు ఆధారాల్లేకపోవడం ఊరట కల్పించే అంశం.

దేశాభివృద్ధికి ఐక్యతే కీలకం..!!

(మొదటిపేజీ తరువాయి) అవసరం ఉందని పేర్కొన్నారు. పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు మన సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పాలని అన్నారు. పరస్పర కలహాలకు దూరంగా ఉంటూ ప్రేమ, ఆప్యాయత, మానవత్వంతో ముందుకు సాగినప్పుడే అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందని వెంకయ్య నాయుడు అభిప్రాయపడ్డారు.

పవన్ కల్యాణ్ రాజీనామా వార్త.. క్షమాపణ చెప్పిన వాట్సాప్ అడ్మిన్

తీసుకుంటామని తెలిపింది. ఇందుకు నేను హృదయపూర్వ కంగా చింతిస్తున్నాను. ఇది పొరపాటున, ఎటువంటి దురుద్దేశం లేకుండా జరిగింది. పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రూప్ సభ్యులందరికీ నా తరపున క్షమాపణలు తెలియజేస్తున్నాను. ఇకపై ఎటువంటి వార్త అయినా పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాతనే పోస్ట్ చేస్తానని హామీ ఇస్తున్నాను. దయచేసి నన్ను మన్నించగలరు' అంటూ సంబంధిత వాట్సాప్ అడ్మిన్ గ్రూప్ సభ్యుడు క్షమాపణ చెబుతూ వివరణ ఇచ్చారు.

భవానీ భక్తుల మృతిపై సీఎం చంద్రబాబు

తీవ్ర విచారం..!!

కనకదుర్గ అమ్మవారి ఆలయానికి దర్శనం కోసం కాలినడకన వస్తున్న భవానీ భక్తులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు.

సౌదీ ఎయిర్‌పోర్టుపై దాడి..

మృతుల్లో భారతీయుడు

సౌదీలోని దమ్మామ్ ఎయిర్‌పోర్టుపై బుధవారం హూతీలు జరిపిన దాడిలో ఇద్దరు మరణించినట్లు దేశ పౌర విమానయాన శాఖ తాజాగా పేర్కొంది. మృతుల్లో ఓ భారతీయుడు కూడా ఉన్నట్లు వెల్లడించింది. గాయపడ్డ వారిలో భారతీయులతో పాటు యెమెన్, బంగ్లాదేశీ వ్యక్తులు కూడా ఉన్నారని పేర్కొంది. ఘటనపై మరింత సమాచారం సేకరిస్తున్నట్లు రియాద్‌లోని భారతీయ ఎంబసీ ఎక్స్ వేదికగా తెలిపింది. బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలియజేసింది. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. ఈ దాడిలో ఎయిర్‌పోర్టు ఏ మేరకు దెబ్బతిన్నదో అధికారులు ప్రస్తుతం అంచనా వేస్తున్నాయి. ఎయిర్‌పోర్టు కార్యకలాపాలను ఇప్పటికే పునరుద్ధరించారు. బుధవారం ఓ డ్రోన్ దాడిని విజయవంతంగా అడ్డుకున్నామని సౌదీ ఇంధన శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అయితే, డ్రోన్ శకలాలు తగిలి ఇద్దరు మరణించారని, మరో ఇద్దరు గాయపడ్డారని చెప్పింది. హూతీల దాడుల నేపథ్యంలో భారత్, అమెరికా తమ దేశ యాత్రికులకు అలర్ట్‌లు జారీ చేశాయి. అక్కడి ఎంబసీలోని అత్యవసర సిబ్బంది మినహా మిగతా వారు తమ కుటుంబాలతో సహా స్వదేశానికి వచ్చేయాలని అమెరికా సూచించింది. సౌదీ అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని భారతీయ ఎంబసీ కూడా సూచించింది.

పండుగ సాయన్న తన పోరాటంతో ఎందరికో

ఆదర్శంగా నిలిచారు

హైదరాబాద్: భూస్వాములు, జమిందార్లపై పోరాటం చేసిన వ్యక్తి పండుగ సాయన్న ముదిరాజ్ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అ న్నారు. తన పోరాటం ద్వారా ఎందరికో ఆ యన ఆదర్శంగా నిలిచారని చెప్పారు. పం



డుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్ర మాలను అధికారికంగా నిర్వహిస్తామని చెప్పారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు. దొరలు ఆ క్రమించిన భూములను సాయన్న తన పోరా టంతో పేదలకు పంచిపెట్టారని కొనియాడా రు. చరిత్ర పుటల్లో ఆయనకూ ఓ పేజీ ఉం డాలన్నారు. ఆయన పోరాటాన్ని ఇప్పటికీ జానపదాలుగా పాడుకుంటారని సీఎం వివ రించారు. "ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలు నిర్మి స్తాం. సర్వాయి పాపన్న, చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించుకుంటు న్నాం. అందెశ్రీ, గద్దర్‌కు అండగా నిలిచాం. కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనా భా ముదిరాజ్‌లదే. గతంలో నాకు వారు చే సిన సాయం ఎప్పటికీ గుర్తుంచుకుంటా. వారికి సంపూర్ణ న్యాయం చేస్తామని హామీ ఇస్తున్నా. మా ప్రభుత్వం వచ్చాక ముదిరాజ్ బిడ్డలకు అనేక అవకాశాలు కల్పించాం. నేను పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మంత్రి వాకిటి శ్రీహరికి రాజకీయంగా అవకాశం కల్పించా. మిగతా ముదిరాజ్ నేతలకు కూడా త్వరలో అవకాశాలు వస్తాయి. జనగణనలో కులగణన చేసి వందేళ్లలో ఎవరూ చేయని పనిని మా ప్రభుత్వం పూర్తిచేసింది. ఏడాదిలోనే కులగణన పూర్తిచేసి దేశానికే ఆదర్శంగా నిలిచాం. బీసీ డి నుంచి బీసీ ఏలోకి మార్చాలని ముదిరాజ్‌లు కోరుతున్నారు. బీసీ సామాజికవర్గాలకు న్యాయం చేయాలనేదే మా ప్రభుత్వం లక్ష్యం. ఎందరు ప్రధానులు మారినా ఎస్సీ కులాల వర్గీకరణ జరగలేదు. దాన్ని కూడా చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచాం. గత ప్రభుత్వాలు ఇచ్చిన సంక్షేమ పథకాలను రెండింతలు పెంచి ఇస్తున్నాం. రాష్ట్రంలో 3.48కోట్ల మంది పేదలకు సన్న బియ్యం ఇస్తున్నాం. ఎల్‌నినో కారణంగా ఇవాళ మార్కెట్‌లో సన్నబియ్యం రేట్లు పెరిగాయి. అనేక మంది పేదలు రేషన్ సన్నబియ్యం తింటున్నారు. ఎన్నికల్లో అండగా ఉండండి.. మీకు ఏం కావాలో నేను చూసుకుంటా" అని సీఎం రేవంత్ అన్నారు.

మరోసారి మానవత్వం చాటుకున్న మంత్రి అనిత

విశాఖపట్నం : ఏపీ హోం మంత్రి అనిత మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు విద్యార్థినులను ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే..



విశాఖపట్నంలోని ఆరిలోవ హెల్త్‌సిటీ బీఆర్‌టీఎస్ మార్గంలో రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటీని బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థి నులకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో బీఆర్‌టీఎస్ రోడ్డు మీదుగా పాయకరావుపేట వెళ్తున్న మంత్రి అనిత రోడ్డు ప్రమాదాన్ని గమనించి అక్కడికి వెళ్లారు. తీవ్ర గాయాలతో ఉన్న విద్యార్థినులకు తక్షణ సాయం అందించి ఆస్పత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ప్రమాదానికి కారణమైన బొలెరో వాహన డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను మంత్రి ఆదేశించారు. గతంలోనూ పలు ప్రమాదాల సమయంలో బాధితులకు అనిత సాయమందించారు.

యువ భారత్‌కు వృద్ధాప్య సవాల్..

2050 నాటికి ప్రతి ఐదుగురిలో ఒకరు 60 ఏళ్లు దాటినవారే!

భారత్‌లో వృద్ధుల జనాభా రాబోయే దశాబ్దాల్లో గణనీయంగా పెరగనుంది. 2050 నాటికి 60 ఏళ్లు దాటినవారి వాటా మొత్తం జనాభాలో 20 శాతానికి మించవచ్చని అంచనాలు సూచిస్తున్నాయి. కుటుంబ వ్యవస్థల్లో మార్పులు, ఉపాధి కోసం వలసలు, పెన్షన్ భద్రతలో లోటు నేపథ్యంలో వృద్ధులకు ఆదాయం, వైద్యం, సంరక్షణ అందించే వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం పెరుగుతోంది. బీహార్‌లోని ఒక చిన్న పట్టణంలో 70 ఏళ్ల వయసున్న ఓ వృద్ధురాలు తన మంచంపై ఒంటరిగా కూర్చుని ఉంది. ఆమె పిల్లలు బెంగళూరు, దుబాయ్‌లలో నివసిస్తున్నారు. రోజూ తన భోజనం, మందులు, ఆఖరికి తన ఒంటరితనాన్ని కూడా ఆమె స్వయంగా భరిస్తోంది. ఈ కుటుంబంలో ఎవరూ తప్పు చేయలేదు. కానీ, దేశంలో వేగంగా మారుతున్న వృద్ధాప్య జీవన విధానానికి ఇది ఒక ప్రత్యక్ష నిదర్శనం. ఇటువంటి కథనాలు మన దేశంలో చాలామంది ఊహించిన దానికంటే వేగంగా పునరావృతమవుతున్నాయి. దశాబ్దాలుగా భారతదేశం తనను తాను ఒక 'యువ దేశం'గా భావించింది. ఉద్యోగ విధానాల నుండి రాజకీయ దృష్టి వరకు ప్రతి అంశాన్నీ అదే నిర్ణయించింది. అయితే, యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ (ఖచీఖీూూ) అంచనాల ప్రకారం.. 2050 నాటికి భారతదేశంలో 60 ఏళ్లు దాటిన వృద్ధుల జనాభా మొత్తం జనాభాలో 20 శాతానికి పైగా పెరుగుతుంది. ఇది నేటి శాతంతో పోలిస్తే రెట్టింపు కంటే ఎక్కువ. 2046 నాటికి, భారత చరిత్రలోనే తొలిసారిగా 15 ఏళ్లలోపు పిల్లల కంటే వృద్ధుల సంఖ్యే ఎక్కువగా ఉండబోతోంది.

మారుతున్న జనాభా సమతుల్యత: ఇది సుదూర భవిష్యత్తుకు సంబంధించిన ఊహాగానం కాదు. ఈ రోజు 40 ఏళ్ల వయస్సు ఉన్న ప్రతి ఒక్కరూ 2046 నాటికి ఆ వృద్ధుల జనాభాలో భాగమవుతారు. యువ మానవ వనరుల కోసం నిర్మించబడిన భారత్, రాబోయే ఒకే ఒక తరంలో వృద్ధులకు అనుకూలమైన వ్యవస్థగా మారాల్సిన అవసరం ఉంది. అయితే, అసలు ప్రశ్న భారత్ వయోభారంతో కూరుకుపోతోందా లేదా అని కాదు.. ఆ వృద్ధాప్యానికి తగిన రక్షణ వలయం ఉందా లేదా అనేదే ప్రశ్న!



ఆర్థికంగా అగాధంలో వృద్ధాప్యం: ఈ విషయంలో ప్రస్తుత గణాంకాలు చాలా ఆందోళనకరంగా ఉన్నాయి: నిరుపేద వర్గాల్లో అధిక జనాభా: భారతదేశంలోని వృద్ధులలో 40 శాతానికి పైగా అత్యంత నిరుపేద ఆదాయ వర్గంలో జీవిస్తున్నారు. ఆదాయ వనరులు లేని పరిస్థితి: దాదాపు 18.7 శాతం మంది వృద్ధులకు పెన్షన్, పొదుపు లేదా కుటుంబ మద్దతు వంటి ఎటువంటి ఆదాయ వనరులు లేవు. పెద్ద సంఖ్యలోని భారతీయులకు వృద్ధాప్యం అనేది కేవలం శారీరక వయోపరిమితి మాత్రమే కాదు.. అది ఒక నిశ్శబ్ద ఆర్థిక సంక్షోభం..

ఉమ్మడి కుటుంబాల క్షీణత - మారిన సమీకరణాలు: గతంలో వృద్ధాప్య భద్రత అనేది కుటుంబ పరిధిలోనే, ఉమ్మడి కుటుంబాల వ్యవస్థలోనే ఉండేది. కానీ నేడు పరిస్థితులు మారాయి: చిన్న కుటుంబాల వల్ల బాధ్యతలను పంచుకునే పిల్లల సంఖ్య తగ్గింది. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు, దేశాలకు వలస వెళ్లడం వల్ల పిల్లలు దూరంగా ఉండాల్సి వస్తోంది. పెరిగిన జీవన వ్యయం వల్ల పిల్లలు తమ స్వంత కుటుంబాన్ని, తల్లిదండ్రుల కుటుంబాన్ని ఒకేసారి పోషించడం సవాలుగా మారింది. 'ధనవంతులు కాకముందే వృద్ధులవడం' జపాన్, దక్షిణ కొరియా, ఐరోపా దేశాలు జనాభా వృద్ధాప్యానికి చేరకముందే తమ ఆర్థిక వ్యవస్థలను, పెన్షన్, ఆరోగ్య రక్షణ మౌలిక వసతులను పటిష్టం చేసుకున్నాయి. కానీ భారతదేశం తగినంత నిధులు, తగినంత సన్నాహక సమయం లేకుండానే ఈ సవాలును ఎదుర్కొంటోంది. ఆర్థికవేత్తలు దీనిని "ధనవంతులు కాకముందే వృద్ధులయ్యే ప్రమాదం" అని పిలుస్తారు.

మన ముందున్న ప్రశ్న: ఇది భయాందోళనలకు గురిచేసే సమయం కాదు, పక్కా ప్రణాళికతో ముందడుగు వేయాల్సిన సమయం. అసంఘటిత రంగానికి చెందిన కార్మికులకు పెన్షన్ కవరేజ్, వృద్ధుల సంరక్షణ వంటి అంశాలపై ప్రభుత్వం, సమాజం ఇప్పుడే దృష్టి సారించాలి. ఒక సాధారణ పౌరుడిగా మిమ్మల్ని మీరు వేసుకోవాల్సిన ప్రశ్న ఒకటే: మీ కుటుంబంలో 60 ఏళ్లు దాటిన వారికి సరైన ఆదాయం, వైద్యం, అత్యవసర సమయంలో సహాయం అందించే వ్యవస్థ అందుబాటులో ఉందా?.. ప్రశ్నించుకోవాలి..

సంపాదకీయం

విదేశాల్లో ఉన్నారుగా.. నా మాటలు వినిపించవులే

: రాహుల్‌పై అమిత్ షా సెటైర్

ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ దిల్లీలో నిరసనలు జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ విదేశీ పర్యటనకు వెళ్లడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇదే విషయాన్ని ప్రస్తావించారు.



మరో 30 ఏళ్లపాటు ఆయన పార్టీ అధికారానికి దూరంగా ఉంటుందని జోస్యం చెప్పారు. "మీరు విదేశాల్లో ఉండటంతో నా మాటలు వినలేరని నాకు తెలుసు. మీరు ఎందుకు విదేశాలకు వెళ్తారో చెప్పరు. సరేలే.. అది మీ వ్యక్తిగతం. కానీ ఒకసారి దిల్లీకి తిరిగివచ్చిన తర్వాత నా మాటలు వినండి. మరో 30 ఏళ్ల వరకు మీరు అధికారంలోకి రారు" అని అమిత్ షా వ్యంగ్యాస్త్రాలు విసిరారు. అలాగే, దేశ రాజధానిలో నిరసనల గురించి అమిత్ షా స్పందించారు. నిరసనలు, ప్రదర్శనల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, రాజకీయ నాయకులు ప్రజాసంక్షేమంపై దృష్టిపెట్టాలని సూచించారు. " గుంపులుగా రావడం, రాజకీయ గారడీ వల్ల ప్రజాతీర్పును ధిక్కరించడం సాధ్యం కాదు. ఎన్నికల్లో గెలవాలంటే ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవాలి. మీరు ఎన్నికైన చోటల్లా సంక్షేమ పథకాలు అమలు చేయండి. లేదంటే మిగిలిన ప్రాంతాల్లో ఆనవాళ్లు లేకుండా తుడిచిపెట్టుకుపోతారు" అని విపక్ష పార్టీలకు సూచించారు. "రాహుల్‌జీ.. మీరు చొరబాటుదార్ల ఓట్లను కాపాడాలని అనుకుంటున్నారు కాబట్టే ప్రతిసారి 'ఓటు చోరీ' గురించి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ (జశీఅస్త్రతీవం) దాని మిత్రపక్షాలు భాజపాపై ఓటు చోరీ ఆరోపణలు చేస్తున్నాయి. కానీ, ఆ పార్టీలు మాత్రం పలు రాష్ట్రాల్లో దశాబ్దాలుగా అధికారానికి దూరంగా ఉన్నాయి. భాజపా 30 ఏళ్ల పాటు అధికారంలో ఉంటుందని నేను చెప్పగానే.. వెంటనే ఓటు చోరీ అంటూ ఆరోపిస్తారు. అమిత్‌షాకు ఎన్నికల ఫలితాలు ముందుగానే ఎలా తెలుస్తాయని అడుగుతుంటారు. అమిత్ షా ఇక్కడే పుట్టారు. ఈ దేశంలోనే నివసిస్తున్నారు. ప్రతి ఆరు నెలలకోసారి విదేశాలకు వెళ్లాల్సిన అవసరం నాకు లేదు. నేను ఈ ప్రజల మధ్యే నివసిస్తున్నాను" అంటూ విపక్షాల నిరసనలకు అమిత్ షా కౌంటర్ ఇచ్చారు.

ఏపీకి తుఫాన్ ముప్పు..! భారీ వర్షసూచన..

బంగాళాఖాతంలో అక్టోబర్ 23 ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ వ్యవస్థ వాయవ్య దిశగా కదులుతూ మరింత బలపడవచ్చని సూచించింది. ఆ తర్వాత వాయుగుండంగా మారి.. తీరం దాటుతుందని వెల్లడించింది. దీని ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.



ఇప్పటికే తమిళనాడు వానలతో జనజీవనం అతలాకుతలమైంది.. మరోవైపు ఏపీకి తుఫాన్ ముప్పు పొంచి ఉంది.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న IMD సమాచారం ప్రకారం.. బంగాళాఖాతంలో శుక్రవారం అల్పపీడనం ఏర్పడే అవకాశముంది.. ఆ తర్వాత ఇది 28న తీరం దాటనుందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. ఇప్పటికే.. తమిళనాడులో ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. కన్యాకుమారిలో కొండచరియలు విరిగిపడ్డాయి.. దీంతో రైలు ఇంజిన్ బోల్తా పడింది. పలువురికి గాయాలు కాగా.. వారిని ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.. కేరళం-కన్యాకుమారి మధ్య రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. తిరునల్వేలి, కన్యాకుమారిలో జలపాతాలు మూసివేశారు. కాగా.. ఇప్పటికే నైరుతి బంగాళాఖాతంలో తమిళనాడు తీరానికి ఆనుకుని కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైతో పాటు తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, రాణిపేట జిల్లాల్లో కుండపోత వర్షాలు పడుతున్నాయి. రోడ్లు జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని చెన్నై సహా పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. అక్టోబర్ 26 వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

ఏపీకి భారీ వర్షసూచన.. బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే వారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ×వీణ హెచ్చరించింది. ప్రస్తుతం నైరుతి బంగాళాఖాతం, తమిళనాడు తీర ప్రాంత ఆవర్తనం నుంచి ఉత్తర కోస్తా వరకు సముద్ర మట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. ఇది శుక్రవారం ఉదయానికి ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతానికి చేరుకోనుంది. ఆ తర్వాత పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ.. ఆగ్నేయ, తూర్పు-మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనంగా మారనుందని వాతావరణ శాఖ అంచనావేసింది.. ఆపై అది వాయుగుండంగా మారే అవకాశముందని తెలిపింది. ఈ తుఫాన్ ప్రభావంతో అక్టోబర్ 27 నుంచి ఉత్తర కోస్తాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. కాకినాడ, విశాఖ జిల్లాల్లో గాలుల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. తీర ప్రాంత ప్రజలు ఎక్కువ అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆదివారం నుంచి మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు. ఇప్పటికే వెళ్లిన వారుంటే.. వెంటనే ఇళ్లకు చేరుకోవాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో సైతం వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

దేవరగట్టు బన్ని ఉత్సవంలో దాడులు.. ఒకరు మృతి

కర్నూలు జిల్లా దేవరగట్టులో నిర్వహించిన బన్ని ఉత్సవం మరోసారి ఉద్రిక్తంగా మారింది. దాడులు ప్రతిదాడులతో ఇరు వర్గాల మధ్య సంప్రదాయ సమరం కాస్తా రణరంగంగా మారిం



ది. గ్రామస్థులు పర స్పరం రాళ్లు, కర్ర లతో తలపడటంతో ఒకరు చనిపోగా, వంద మందికి పైగా తీవ్రంగా గాయ పడ్డారు. పోలీసులు ఎంత ప్రయత్నించినా ఈ హింసను ఆపలేకపోయారు. గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం ఆదోని ఆసుపత్రికి తరలించినట్లు వైద్యులు తెలిపారు.

దేవరగట్టులో రక్తసిక్తమైన బన్నీ ఉత్సవం..!

(మొదటిపేజ తరువాయి) భక్తులు ఆలయ కమిటీ సభ్యులు ముందుగా డోల్లబండ నుండి మాల మల్లేశ్వరుని బండారుని తీసుకొని జిల్లా పోలీసు యంత్రాంగం విక్రాంత్ పాటిల్, కలెక్టర్లకు, డీఎస్పీ, సీఐ రవిశంకర్ రెడ్డి ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి లను బండారం ఇచ్చి ఉత్సవాలకు అనుమతిని కోరారు. అనంతరం అశేష భక్తుల కోలహాలాల మధ్య స్వామి వారి కల్యాణోత్సవం గిరిపైకి అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం స్వామివారి విగ్రహాలను పల్లకిలో ఉంచి గిరి నుండి సింహాసన కట్ట వద్దకు చేర్చే కార్యక్రమంలో భాగంగా ఇరుకు స్థలంలో రింగు కర్రలతో కాగడాలు అగ్గి దివిటీలు విసురుకుంటూ భక్తులను భయభ్రాంతులకు గురి చేశారు. ఈ క్రమంలోనే కొంతమందికి గాయాలయ్యాయి. అనంతరం ఉత్సవం నిర్వహించే మూడు గ్రామాల భక్తులు స్వామివారి పల్లకిని కాపు కాస్తు, బన్నీ క్షేత్ర యాత్రకు వెళ్లే క్రమంలో మరికొంత అలజడి రేగి, అగ్గిదివిటీలు కాకడాలు విసరటం వల్ల, రింగు కర్రలు తిప్పటం వల్ల వందల సంఖ్యలో భక్తులు గాయాల పాలయ్యారు. ఇందులో భాగంగానే తలకు బలమైన గాయం తగలడం వల్ల షఫి(46) తలపగలగా,ఇదే దెబ్బల వల్ల ఆలూరుకు చెందిన పోతురాజు (32) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో పక్క వివిధ కారణాలతో వందలకు పైగా భక్తులకు గాయాలు ,కాళ్లకు దెబ్బలు తగిలి, రక్తపు గాయాలతో మెరుగైన వైద్యం కోసం ఎంతోమంది గాయాలపాలైన భక్తులు ఆదోని,ఆలూరు,కర్నూలు ప్రభుత్వాసుపత్రులకు వైద్యం నిమిత్తం తరలించారు.వీరిలో చాలామంది రక్తపు గాయాలతో తలపై బండారు అంటించుకొని, మాకేమీ కాలేదు... శ్రీ మాళ సహిత మల్లేశ్వర స్వామి ఆచారమే, సాంప్రదాయమే నెగ్గాలని అందుకు తాము అడ్డుకాబోమని చెప్పటం విశేషం. అనంతరం బన్నీ జైత్రయాత్ర పాదాల కట్ట షమీ వృక్షం మీదుగా రాక్షస పడకు చేరుకుంది. అక్కడ బల్లూరు గ్రామానికి చెందిన గురవయ్య తన కుడి తొడ నుండి 5 చుక్కల రక్తాన్ని మణి మల్లాసుర రాక్షసులకు అర్పించటంతో జైత్రయాత్ర దిగ్విజయంగా ముగిసింది. ఇక్కడి నుండి తిరిగి స్వామివారి పల్లకి అదే వేగంతో తెల్లవారుజామున ఎదురు బసవన్న గుడి వద్దకు చేరుకుంది. అనంతరం అక్కడ గిరిమలయ్య స్వామి చెప్పిన కార్ణీకం , భవిష్యవాణి అందరినీ ఆకట్టుకుంది.

భవిష్యవాణి చెప్పిన గిరి మల్లయ్య స్వామి: ఎదురు బసవన్న గుడి వద్ద తెల్లవారుజామున అందరూ ఆసక్తిగా ఎదురుచూసే భవిష్యవాణి (కార్ణీకం)ని గిరి మల్లయ్య స్వామి సెలవిచ్చారు. భవిష్యవాణిలో...మల్లిగిహువ్వ నింద గంగి మాళ నింతాళ... నగహళ్లి (పత్తి)రూ 7900/-, (జొన్నలు) బిళి జోళ రూ. 3400/-, 3 - 6 ఆదితు ,6 వర్ణాదితూ అంటూ డుర్ర్...గోపరాక్...అంటూ భవిష్యవాణిని భక్తులకు వినిపించారు. దీంతో అక్కడి నుండి స్వామివారి పల్లకి సింహాసన కట్టకు చేరుకోగా అందరూ చప్పట్లతో జైత్రయాత్ర ముగిసిందని కరతాళ ధ్వనులు వినిపించారు. దీంతో ముఖ్యంగా చెప్పుకోబడ్డ బన్నీ జైత్రయాత్ర ప్రశాంతంగా ముగిసింది. అనంతరం గురవయ్య ఆటలు, గొలుసు తెంపు కార్యక్రమం,దేవదాశీల నృత్యము లాంటి మరిన్ని కార్యక్రమాలు అనంతరం జరుగునని భక్తులు, కమిటీ సభ్యులు అర్చకులు తెలిపారు.

అధికారులు పోలీసుల నిఘా మధ్య బన్నీ ఉత్సవాలు - ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి

రాష్ట్రంలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపబడే దసరా బన్నీ ఉత్సవాలకు దేవరగట్టు ప్రాంతం వేదికగా రాష్ట్రంలోనే ప్రసిద్ధిగా నిలబడటం మన ప్రాంత విశేషం. అధికారులు పోలీసులు తీసుకున్న గట్టినిఘా భద్రత వల్లే ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసాయి. ఉత్సవాలలో ఒకరు మృతి చెందారని, వారి మృతి తమకు తీరని లోటని, కుటుంబాలకు ఆ భగవంతుడే ఆయురారోగ్యాలతో పాటు ధైర్యాన్ని కలిగించాలని ఆలూరు తెదేపా ఇన్చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. పోలీసులు అధికారుల శ్రమ ఎనలేనిదని గుర్తు చేశారు.

పోలీసుల ప్రయత్నం దిశగా సీసీ కెమెరాలు, డ్రోన్లు, పటిష్ట పాత్రతను ఏర్పాటు చేసాం అయితే సాంప్రదాయానికి తాము అడ్డుకాము - జిల్లా పోలీసు ఉన్నతాధికారి విక్రాంత్ పాటిల్

నెలరోజుల ముందు నుండి ఎంతో శ్రమతో ఉత్సవాలు నిర్వహించే ఆయా గ్రామాలలో అవగాహన కల్పించాం పటిష్ట బందోబస్తును సీసీ కెమెరాలు డ్రోన్ల సహాయంతో భక్తుల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని తమవంతుగా పోలీసులు బలగాలు ఎంతో శ్రమించాయి. అయినప్పటికీ ఒకరు మృతి చెందటం తమను ఎంతో కలిచి వేసిందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. అయినా మద్యం తాగి ఉత్సవాలలో పాల్గొనడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయనీ, రానున్న కాలంలో ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేందుకు మరింత బందోబస్తును పకడ్బందీని ఏర్పాటు చేసి భక్తుల మనోధైర్యాన్ని ఆచారాన్ని కాపాడుతాం.

చదువుతో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు

డీఎస్పీగా విజయం సాధించిన ఆంజనేయులును ఘనంగా సన్మానించిన

జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మునిర్ అహ్మద్ షరీఫ్

మిర్యాలగూడ అక్టోబర్ 22 అమరావతి వెలుగు మిర్యాలగూడ జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.మునిర్ అహ్మద్ షరీఫ్ గ్రూప్-1 పరీక్షలో విజయం సాధించి డీఎస్పీ



పోస్టుకు ఎంపికైన ఆంజనేయులును ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదల, కృషి, నిరంతర సాధనకు చదువు తోడైతే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు.ఆంజనేయులు సాధించిన విజయం ఎంతోమంది నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఆర్థిక, సామాజిక పరిస్థితులు ఎలా ఉన్నా,లక్ష్యంపై స్పష్టత, కష్టపడే తత్వం, ఆత్మవిశ్వాసం ఉంటే అనుకున్న గమ్యాన్ని చేరుకోవచ్చని అన్నారు.ఆంజనేయులు ఈ స్థాయికి చేరుకోవడంలో అక్క,బావ అందించిన సహకారం, ప్రోత్సాహం ఎంతో అభినందనీయమని తెలిపారు.ఒక వ్యక్తి విజయం వెనుక కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, త్యాగం, అండదండలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.చిన్నతనంలోనే ఆంజనేయులు అమ్మ క్యాన్సర్ వ్యాధి తో చనిపోవడం తో చదువుకు మద్దతుగా నిలిచి, లక్ష్య సాధనకు తోడ్పడిన అక్క, బావలను ప్రత్యేకంగా అభినందించారు.నేటి యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో చదువుతూ పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు.చదువు కేవలం ఉద్యోగం పొందడానికి మాత్రమే కాకుండా, జీవితంలో గౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, సమాజంలో ఉన్నత స్థానాన్ని అందించే సాధనమని తెలిపారు.ఆంజనేయులు భవిష్యత్తులో పోలీసు శాఖలో ప్రజలకు సేవలందిస్తూ, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆర్గనైజర్ సెక్రటరీ రషీద్, ప్రశాంత్ పరమేష్ రమేష్ లు పాల్గొని ఆంజనేయులుకు అభినందనలు తెలిపారు.

డ్రోన్ నిఘా నీడలో ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్లు

పుట్టపర్తి, అక్టోబరు 22, అమరావతి వెలుగు :







శ్రీ సత్యసాయి జిల్లావ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద పరిస్థితులు, సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పోలీసు అధికారులకు వైర్‌లెస్ ద్వారా తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఎన్నికల నియమ నిబంధనల అమలు, జనసమూహాల నియంత్రణ, వాహనాల రాకపోకల క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై నిఘా ఉంచాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు జిల్లావ్యాప్తంగా పటిష్ట భద్రతా చర్యలు కొనసాగుతున్నాయి.

పేదల సేవలో చిరస్మరణీయుడు...

ఎస్.ఆర్.శంకరన్

నెల్లూరు, అక్టోబరు22, అమరావతి వెలుగు పేదలు, అణగారిన వర్గాల సంక్షేమానికి జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శ ఐఏఎస్ అధికారి ఎస్.ఆర్. శంకరన్ సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శంకరన్ జయంతి సందర్భంగా గురువారం ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రకటన విడుదల చేశారు. నిరాడంబరత, నిజాయితీ, నిబద్ధతలకు ప్రతీకగా నిలిచిన శంకరన్.. అధికారమంటే హోదా, ఆర్భాటం కాదని, ప్రజలకు సేవ చేయడమే నిజమైన బాధ్యతని తన జీవితంతో చాటిచెప్పారని తెలిపారు. 1934 అక్టోబరు 22న తమిళనాడులోని తంజావూరు జిల్లాలో జన్మించిన శంకరన్ మద్రాసు విశ్వవిద్యాలయంలో బీకాం పూర్తి చేశారు.



కొంతకాలం అధ్యాపకుడిగా పనిచేసిన ఆయన 1957లో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్ నుంచి ప్రిన్సిపల్ సెక్రటరీ, వివిధ శాఖల కార్యదర్శి, త్రిపుర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వరకు పలు బాధ్యతలు నిర్వహించారు. 1992లో పదవీ విరమణ చేసిన అనంతరం కూడా ప్రజాసేవను కొనసాగించారు. ఉన్నత పదవుల్లో ఉన్నప్పటికీ అత్యంత నిరాడంబర జీవనశైలిని అనుసరించేవారని కలెక్టర్ పేర్కొన్నారు. సామాన్యుల శ్రమను గౌరవించడం, పేదల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించడం ఆయన ప్రత్యేకతలన్నారు. తన పెన్షన్‌లో కొంత భాగాన్ని ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమానికి అందించడంతో పాటు పేదల హక్కుల పరిరక్షణకు కృషి చేశారని తెలిపారు. శంకరన్ సేవలను స్మరించుకుంటూ నెల్లూరు కలెక్టరేట్‌లోని ఓ హాల్‌కు ఆయన పేరు పెట్టినట్లు పేర్కొన్నారు. 2010 అక్టోబరు 7న ఆయన కన్నుమూసినా, పేదల అభ్యున్నతికి చేసిన సేవలు నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజల పట్ల బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలనే సందేశాన్ని శంకరన్ జీవితం అందిస్తోందని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకతే...

వైఎస్సార్‌సీపీకి బలం

కొత్తచెరువు ఎంపీటీసీ-2 స్థానానికి మహాలక్ష్మి నామినేషన్

కొత్తచెరువు, అక్టోబరు22, అమరావతి వెలుగు వైఎస్సార్‌సీపీ తరఫున కొత్తచెరువు ఎంపీటీసీ-2 స్థానానికి మహాలక్ష్మి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్న అసంతృప్తి ప్రజల్లో ఉందని, ఆ ప్రభుత్వ వ్యతిరేకత తమ పార్టీకి అనుకూలంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తచెరువు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. మండల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా, మండల స్థాయిలో ప్రజల మద్దతుతో వైఎస్సార్‌సీపీ విజయదుందుభి మోగిస్తుందని మహాలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు.



కూటమి ప్రభుత్వ అభివృద్ధి, పవన్‌కళ్యాణ్

సంక్షేమ కార్యక్రమాలే లక్ష్యం

పుట్టపర్తి, అక్టోబరు 22, అమరావతి వెలుగు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు జనసేన పార్టీకి మద్దతు ఇస్తారని పుట్టపర్తి జడ్పీటీసీ అభ్యర్థి చిలకం మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం పుట్టపర్తి జడ్పీటీసీ స్థానానికి జనసేన పార్టీ తరఫున ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఆయన సతీమణి చిలకం ఛాయాదేవి కూడా జనసేన పార్టీ తరఫున నామినేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ ప్రజల ఆదరణతో ముందుకు సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత మేలు చేకూరుస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జనసేన పార్టీ పనిచేస్తోందని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు ప్రజల మద్దతుతో పోటీ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.





చెదురుమదురు ఘటనలు మినహా...

ప్రశాంతంగా నామినేషన్లు

అనంతపురం, అక్టోబరు 22, అమరావతి వెలుగు జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని స్థానిక



సంస్థల జనరల్ అబ్జర్వర్ బి. స్మరణ్ రాజ్, ఐఎఎస్, జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు సుబ్బరాజు, ఐఎఫ్ఎస్ తెలిపారు. గురువారం అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న జెడ్పీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వారు పరిశీలించారు. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుందని, అభ్యర్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జెడ్పీటీసీ అభ్యర్థి ఎన్నికల ఖర్చు గరిష్ఠంగా రూ.8 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థి ఖర్చు రూ.4 లక్షలుగా నిర్ణయించినట్లు తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి, సీపీఓ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన...

జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్







కొత్తచెరువు, అక్టోబరు 22, అమరావతి వెలుగు :

కొత్తచెరువులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎం. మౌర్య భరద్వాజ్ గురువారం పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు, హెల్ప్‌డెస్క్‌లు, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలు, ప్రమాణపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. నామినేషన్ల కేంద్రాల వద్ద తోపులాటలు, అనవసర గుంపులు ఏర్పడకుండా పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

స్థానిక ఎన్నికల వేళ వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నాయకుల చేరికలు

పుట్టపర్తి, అక్టోబరు 22, అమరావతి వెలుగు :



స్థానిక ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల వేళ పుట్టపర్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తిలోని పార్టీ కార్యాలయంలో ఈ చేరికలు జరిగాయి. పుట్టపర్తి రూరల్ మండలం నిడిమామిడి పంచాయతీలో టీడీపీ సీనియర్ నాయకుడు సత్యమయ్య ఆధ్వర్యంలో 10



కుటుంబాలు, బొంతలపల్లిలో టీడీపీ నాయకులు చలపతి, నాగప్ప ఆధ్వర్యంలో 10 కుటుంబాలు, అమగొండపాళ్యంలో టీడీపీ నాయకుడు శ్రీరాములు ఆధ్వర్యంలో ఐదు కుటుంబాలకు పైగా వైఎస్సార్‌సీపీలో చేరినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. అదేవిధంగా నల్లమాడ మండల కేంద్రంలోని నల్లమాడ పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు కేశ నాయక్ రామకృష్ణ, రామప్ప, రాజు,



వెంకటేష్, రామ్‌మోహన్ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఓడీసీ మండలం మిట్టపల్లికి చెందిన టీడీపీ నాయకుడు రొద్దం మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులు కూడా పార్టీలో చేరినట్లు వైఎస్సార్‌సీపీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నల్లచెరువులో వైసీపీకి షాక్..
టీడీపీలోకి కీలక నేతలు

నల్లచెరువు, అక్టోబరు 22, అమరావతి వెలుగు : మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. పలువురు కీలక నాయకులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో



చేరారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో టీడీపీ కండువాలు కప్పుకున్న వారికి ఆయన సాదరంగా స్వాగతం పలికారు. టీడీపీలో చేరిన వారిలో నల్లచెరువు మాజీ ఎంపీపీ రమణారెడ్డి, జడ్పీటీసీ భర్త బసిరెడ్డి విశ్వనాథరెడ్డి, ఉవి జర్ల మాజీ సర్పంచి కుమారుడు సమీవుల్లా, తవళంమర్రి మాజీ సర్పంచి సుధాకర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి యాదవ్, నల్లచెరువు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి ఉన్నారు. వీరితో పాటు అంజనప్ప నాయక్, చంద్ర నాయక్, మహదేవ మోహన్‌రెడ్డి, మహదేవరెడ్డి తదితరులు టీడీపీలో చేరారు.

అభివృద్ధిపై నమ్మకంతో చేరికలు...

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నమ్మకంతోనే టీడీపీలో చేరినట్లు నాయకులు తెలిపారు. కదిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేస్తున్న కృషి తమను ఆకర్షించిందన్నారు. ఆయన నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి కృషి చేస్తామని, మండలంలో టీడీపీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నల్లచెరువు మండల కన్వీనర్ రాజశేఖర్, మండల కమిటీ నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ల కేంద్రం వద్ద...
పటిష్ట పోలీసు బందోబస్తు

కొత్తచెరువు, అక్టోబరు 22, అమరావతి వెలుగు శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా పటిష్ట పోలీసు



బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు పుట్టపర్తి డీఎస్పీ సి. మాణిక్యరావు ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపట్టారు. నామినేషన్ల కేంద్రం వద్ద డీఎస్పీ సి. మాణిక్యరావుతో పాటు సీఐలు యువరాజు, రాజశేఖర్, పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం కేంద్రంలోకి అనుమతిస్తున్నారు. కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు విధించి, నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు అభ్యర్థులు, ప్రజలు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని డీఎస్పీ సి. మాణిక్యరావు కోరారు.

నల్లమాడ జడ్పీటీసీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా...
చంద్రకళ నామినేషన్

నల్లమాడ, అక్టోబరు 22, అమరావతి వెలుగు : నల్లమాడ జడ్పీటీసీ స్థానానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా దుంగావత్ చంద్రకళ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త



దుంగావత్ రమేష్ నాయక్ సతీమణిగా, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న చంద్రకళకు పార్టీ అధిష్ఠానం అవకాశం కల్పించింది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తుంచుకున్నారని చంద్రకళ పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు, అర్హులకు పింఛన్ల పంపిణీలో జాప్యం వంటి అంశాలపై ప్రజల్లో అసంతృప్తి ఉందని అభిప్రాయపడ్డారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ కుటుంబం చాలాకాలంగా సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. తన భర్త రమేష్ నాయక్ పుట్టపర్తి నియోజకవర్గవ్యాప్తంగా పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. నల్లమాడ జడ్పీటీసీ పరిధిలోని ఓటర్లు వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి తన విజయానికి సహకరించాలని కోరారు. తనపై నమ్మకంతో జడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి చంద్రకళ కృతజ్ఞతలు తెలిపారు.

చాయ్ పే చర్చలో ఎన్డీయే అభ్యర్థులకు...
మద్దతు కోరిన నేతలు

అనంతపురం, అక్టోబరు 22, అమరావతి వెలుగు : అనంతపురం జిల్లా అధ్యక్షుడు రాజేష్ ఆధ్వర్యంలో గురువారం పీటీసీ మైదానంలో 'చాయ్ పే చర్చ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా



ప్రముఖులతో పాటు మార్నింగ్ వాకర్స్‌తో సమావేశమై ఎన్డీయే కూటమి మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్‌తో పాటు మున్సిపల్ కార్పొరేటర్ అభ్యర్థులందరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్, ఎన్నికల ఇన్‌ఛార్జి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె దేవానంద్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం మున్సిపల్ ఎన్నికలకు కూటమి సమన్వయ వ్యూహం

అనంతపురం , అక్టోబరు 22, అమరావతి వెలుగు : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అనంతపురం నగరంలో కూటమి



అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నేతలు సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కూటమి పార్టీల సమన్వయ సమావేశంలో ఎమ్మెల్సీ వద్దే దళవాయి రమాదేవి పాల్గొన్నారు. బీజేపీ, జనసేన, టీడీపీ జిల్లా అధ్యక్షులు, ముఖ్య నేతలు, మేయర్ అభ్యర్థి అజేష్, 62 మంది కార్పొరేటర్ అభ్యర్థులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు సమావేశానికి హాజరయ్యారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, అనంతపురం నగర అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళిక ఉందని తెలిపారు. 2014-19 మధ్య జరిగిన అభివృద్ధిని, 2019-24 మధ్య చోటుచేసుకున్న పరిణామాలను ప్రజలు గమనించారని పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో నగరంలోనూ అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగేందుకు కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. డంపింగ్ యార్డులో ఇప్పటికే 75 శాతం చెత్తను తొలగించామని, త్వరలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, పార్కు, లాజిస్టిక్ హబ్



ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సుప్రీంకోర్టు తీర్పులను వక్రీకరిస్తూ జగన్



అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, సీట్ల సర్దుబాటుపై చర్చలు ముగిసిన నేపథ్యంలో ఇకపై కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా అందరూ సమష్టిగా పనిచేయాలని సూచించారు. గత రెండేళ్లలో నగరంలో రూ.1,300 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రూ.300 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. ఈ అభివృద్ధి



మరింత కొనసాగాలంటే మేయర్ అభ్యర్థి అజేష్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్సీ వద్దే దళవాయి రమాదేవి మాట్లాడుతూ, నగర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగేందుకు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నగర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు సమష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. మేయర్ అభ్యర్థి అజేష్ బాబు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వంతోనే నగర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేసి అన్ని స్థానాల్లో విజయం సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో కూటమి అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలు, ఎన్నికల ప్రచార ప్రణాళిక, పార్టీల మధ్య సమన్వయం తదితర అంశాలపై చర్చించారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు..
ఎంసీఎంసీ ఏర్పాటు

అనంతపురం, అక్టోబరు 22, అమరావతి వెలుగు : స్థానిక సంస్థల జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ ప్రకటనల ధ్రువీకరణ, పెయిడ్ న్యూస్ పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో మీడియా ధ్రువీకరణ, పర్యవేక్షణ కమిటీ (ఎంసీఎంసీ) ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఐఏఎస్ కమిటీ చైర్మన్‌గా, జిల్లా పరిషత్ సీఈవో పి.విజయలక్ష్మి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఏ.బాలకొండయ్య సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.



అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్లానింగ్ సెక్షన్ ఎదురుగా ఉన్న గదిలో ఎంసీఎంసీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీవీ ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లు, రేడియో, సినిమా హాళ్లు, బహిరంగ ప్రదేశాల్లోని ఆడియో, వీడియో ప్రదర్శనలు, ఈ-పేపర్లు, బల్క్ ఎస్ఎంఎస్‌లు, వాయిస్ మెసేజ్‌లు, సామాజిక మాధ్యమాల్లో ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనలను కమిటీ పర్యవేక్షిస్తుందని వివరించారు. పెయిడ్ న్యూస్ వ్యవహారాలనూ పరిశీలిస్తుందని పేర్కొన్నారు. గుర్తింపు పొందిన లేదా నమోదైన రాజకీయ పార్టీలు, వ్యక్తిగత అభ్యర్థులు తమ రాజకీయ ప్రకటనల ధ్రువీకరణ కోసం ప్రసారం, ప్రదర్శన ప్రారంభానికి కనీసం మూడు రోజుల ముందుగా కమిటీకి దరఖాస్తు సమర్పించాలి. అనెక్సర్-ఎ నమూనాలో దరఖాస్తుతోపాటు ప్రతిపాదిత ప్రకటనకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రూపంలో రెండు కాపీలు, ధ్రువీకరించిన ప్రతిలేఖనం (ట్రాన్స్క్రిప్షన్), ఇతర వివరాలను అందజేయాలని కలెక్టర్ సూచించారు.

పెద్దపప్పూరులో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన
జిల్లా సంయుక్త కలెక్టర్ విష్ణుచరణ్

అనంతపురం , అక్టోబరు 22, అమరావతి వెలుగు : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు--2026కు సంబంధించి పెద్దపప్పూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను జిల్లా సంయుక్త కలెక్టర్ సి.విష్ణుచరణ్ గురువారం పరిశీలించారు. ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ ప్రకటన, నోటీసు బోర్డు ఏర్పాటు, సీసీటీవీ కెమెరాల పనితీరు, భద్రతా ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను సకాలంలో అందించాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ల చివరి రోజు చివరి సమయంలో సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, భద్రతా పరమైన లోపాలు లేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, పోలీసులను సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్, పెద్దపప్పూరు ఎంపీడీవో, మార్క్‌ఫెడ్ డీఎం, ఎన్నికల అధికారి పెన్నేశ్వరి, తహసీల్దార్ బాలాజీ రాజు, ఎన్నికల సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.



పార్ట్‌నర్‌షిప్ సదస్సుకు సర్వం సిద్ధం

అనంతపురం, అక్టోబరు 22, అమరావతి వెలుగు : అనంతపురం నగరంలోని జేఎన్‌టీయూ ఎన్టీఆర్ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించనున్న సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్-



2026 ప్రాంతీయ సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి మండలి (ఏపీ ఈడీబీ) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈ సదస్సు ఏర్పాట్లను గురువారం ఆయన జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సదస్సుకు హాజరయ్యే పారిశ్రామికవేత్తలు, ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జేఎన్‌టీయూ ఎన్టీఆర్ ఆడిటోరియం, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. వేదిక, ప్రతినిధుల సీటింగ్, భోజన వసతి, పార్కింగ్, ఎంఎస్ఎంఈ స్టాళ్ల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమాన్ని నిర్దిష్ట సమయ పట్టిక ప్రకారం నిర్వహించాలన్నారు.

పెట్టుబడులకు ప్రాధాన్యం... అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలకు సంబంధించి నిర్వహిస్తున్న ఈ ప్రాంతీయ సదస్సులో ఏరోస్పేస్, రక్షణ రంగం, ఆటోమొబైల్, సహజ వ్యవసాయం, ఉద్యానవన పంటలు, ఆహార శుద్ధి, పునరుత్పాదక ఇంధన రంగాలపై చర్చించనున్నారు. ఏపీ పెవిలియన్‌లో నాలుగు జిల్లాల ప్రత్యేక ఉత్పత్తులను ప్రదర్శించడంతో పాటు ఎంఎస్ఎంఈ, సాంకేతిక ఉత్పత్తుల ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు. పెట్టుబడిదారులతో చర్చలు జరిపి పెట్టుబడి భాగస్వామ్యాలను ఖరారు చేయడంతో పాటు పలు ప్రాజెక్టులకు సంబంధించి అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) చేసుకునేలా కార్యక్రమాన్ని రూపొందించారు.

ఉదయం 10.30 గంటలకు ప్రారంభం... శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ఏపీ పెవిలియన్, ఎంఎస్ఎంఈ, సాంకేతిక ఉత్పత్తుల ప్రదర్శన ప్రారంభం కానుంది. 11.15 గంటలకు ప్రారంభ సమావేశం, మధ్యాహ్నం 12.30 గంటలకు ఎంఓయూలపై సంతకాలు, మధ్యాహ్నం 1 గంటకు కీలక ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. అనంతరం 1.30 గంటలకు భోజనం, పెట్టుబడిదారులతో పరస్పర చర్చలు జరగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, ఏపీఐఐసీ ఎండీ దినేష్ కుమార్, ఏపీ ఈడీబీ సీఈఓ సగిలి షమ్మోహన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ శుభం బన్సల్, ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈఓ విశ్వ తదితర ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. జిల్లా పరిశ్రమల శాఖ జీఎం శ్రీనివాస యాదవ్, ఏపీఐఐసీ జెడ్ఎం నాగకుమార్, ఆర్డీఓ ప్రేమంతకుమార్, ఐఅండ్‌పీఆర్ డీఐపీఆర్ఓ ఏ.బాలకొండయ్య, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, డీఎస్ఓ శోభారాణి, టౌన్ తహసీల్దార్ రాజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by : JANAPATI VENKATA RAMESH BABU, #1-1189-21A, NGO Colony, KADIRI - 515591, Anantapuramu (Dist.), AP (State) and Printed at M/s AK PUBLICATIONS, #1-1189-2A, NGO Colony, Kadiri - 515591, Anantapuramu (Dist), AP (State) and Published at #1-1189-21A, NGO Colony, Kadiri - 515591, Anantapuramu (Dist.), (A.P), Editor : JANAPATI VENKATA RAMESH BABU, RNI No. APTEL / 2022 / 85169, E-mail : amaravathivelugu@gmail.com, Cell: 9440814576